విశ్రాంత ఎస్ఐకి టోకరా

రియల్ ఎస్టేట్ సంస్థ ఎండీతో సహా నలుగురిపై చీటింగ్ కేసు

బంజారాహిల్స్, మే 28: స్థలం విక్రయం పేరుతో విశ్రాంత ఎస్ఐని నమ్మించి మోసం చేసిన రియల్ ఎస్టేట్ సంస్థ ఎండీతో సహా నలుగురిపై ఫిలింనగర్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్‌లోని ఈస్ట్ కాకతీయ నగర్‌లో నివాసముంటున్న ఈడిగ శ్రీశైలం పోలీసు శాఖలో ఎస్ఐగా పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందాడు. ఏడాది కిందట అతడికి ఫిలింనగర్‌లోని త్రివిష్ట వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మార్కెంటింగ్ మేనేజర్‌గా పనిచేస్తున్న నాగరాజు పరిచయమయ్యాడు. సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల్ గ్రామ శివారులో ఉన్న స్థలం కొనుగోలు చేస్తే మంచి లాభం వస్తుందని నమ్మబలికాడు. అతడి మాటలు నమ్మిన శ్రీశైలం తన భార్య లక్ష్మి పేరుతో త్రివిష్ట వెంచర్స్ సంస్థ నుంచి రూ.22 లక్షల ధరకు మూడు గుంటల భూమి కొనేందుకు అగ్రిమెంట్ చేసుకున్నాడు. అడ్వాన్స్‌గా రూ.10 లక్షలు చెల్లించాడు. మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ చేస్తామని సంస్థ చైర్మన్ సీతారాం, మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, బాబ్జీ తదితరులు నమ్మించారు. అయితే, అనుకున్న సమయానికి రిజిస్టర్ చేయకపోగా.. వివిధ కారణాలు చెబుతూ కాలయాపన చేశారు. దీంతో ఫిలింనగర్‌లోని ఆఫీసుకు వెళ్లగా.. ఫేజ్ -1లోని స్థలానికి బదులుగా ఫేజ్-2లో ఉన్న స్థలం రిజిస్టర్ చేయిస్తామని నమ్మబలికారు. దీంతో మరో రూ.10లక్షలు చెల్లించారు. అయితే, రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లగా.. సంస్థ నుంచి ఎవరూ రాకపోవడంతో ఇటీవల మరోసారి ఆఫీసుకు వెళ్లి ప్రశ్నించగా.. తీసుకున్న రూ.20 లక్షలు తిరిగి ఇస్తామని చెప్పి చెక్కులు ఇచ్చారు. ఆ చెక్కులు బ్యాంకులో డిపాజిట్ చేయగా.. బౌన్స్ అయ్యాయి. ఉద్దేశపూర్వకంగానే మోసం చేసిన సంస్థ చైర్మన్ సీతారాంతో పాటు ఇతరులపై చర్యలు తీసుకోవాలని శ్రీశైలం మంగళవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 406, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

బ్యాంకులో బురిడీ

ఆన్‌లైన్‌లో మీ ఖాతాకు డబ్బు పంపిస్తానని మోసం

వెంగళరావునగర్, మే 28: బ్యాంకులో ఓ ఖాతాదారుడిని బురిడీ కొట్టించాడో మోసగాడు. ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌కు డబ్బు పంపిస్తానని నమ్మించి.. నకిలీ మెసేజ్ చూపెట్టి అక్కడి నుంచి ఉడాయించాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణనగర్‌లో నివాసముండే తోట మోహన్ ప్రైవేటు ఉద్యోగి. సోమవారం మధ్యాహ్నం మధురానగర్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డబ్బును డిపాజిట్ చేసేందుకు వచ్చాడు. అతడిని మోసగాడు గమనించాడు. మోహన్ వద్దకు వచ్చిన మోసగాడు.. తనకు క్యాష్ అవసరం ఉన్నది.. మీ వద్దనున్న రూ.24 వేలు ఇస్తే ఆన్‌లైన్ ద్వారా మీ ఖాతాకు డబ్బు పంపిస్తానని చెప్పి, నగదు తీసుకున్నాడు. కొద్ది క్షణాల్లోనే బాధితుడు మోహన్ ఖాతాకు డబ్బు పంపినట్టు మోసగాడు ఓ మెసేజ్ చూపించి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొద్ది సేపటి తర్వాత మోహన్ తన ఖాతాను పరిశీలించుకోగా.. డబ్బు జమ కాలేదు. దీంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయ కళాశాల హాస్టల్‌కు ఐఎస్‌వో 22000:2018 సర్టిఫికేషన్‌ను పొందడం గర్వంగా ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శోభన అన్నారు. హాస్టల్ హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను అందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాలలోని హాస్టల్‌లో ఆహార భద్రత, పరిశుభ్రతలో ఉన్నత ప్రమాణాలను పాటించడం వల్లే ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికేషన్‌ను పొందడం జరిగిందన్నారు. ఈ సర్టిఫికెట్‌ను పొందడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె హెచ్‌వైఎం ప్రతినిధి శివయ్య, హాస్టల్ ఇన్‌చార్జి ఎంపీ మాలతి, వార్డెన్ ఆరతి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల హాస్టల్‌కు ఐఎస్‌వో సర్టిఫికేషన్ పొందినందుకు గాను ప్రిన్సిపాల్, సిబ్బందిని కళాశాల చైర్మన్ ఆదిత్య మార్గం, కార్యదర్శి వినయ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

- అబిడ్స్, మే 28

3 రోజుల కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వరరావు

నాంపల్లి కోర్టులు, మే 28 (నమస్తే తెలంగాణ): సీసీఎస్‌లో ఏసీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న టి.శ్రీరామ ఉమామహేశ్వరరావును 3 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అక్తర్ అఫ్రోజ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 29న ఉదయం 9.30 నుంచి 31న సాయంత్రం 5 గంటల లోపు విచారించి, ఆ తర్వాత నిందితుడిని కోర్టు ఎదుట హాజరుపర్చాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. నిందితుడి తరపు న్యాయవాది సమక్షంలోనే విచారణ చేపట్టాలని, థర్డ్ డిగ్రీ (శారీరకంగా హింసకు గురి చేయకుండా)ని ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులను అధికారులు పాటించాలని పేర్కొంది. విచారణ కొనసాగుతున్న సమయంలో న్యాయవాది చొరవ తీసుకోరాదని, సైగల ద్వారా నిందితుడికి సహకరించకూడదని తెలిపింది. విచారణ అధికారికి, నిందితుడికి కొంత దూరంలో న్యాయవాది ఉండాలని వివరించింది. చంచల్‌గూడ జైలులో ఉన్న నిందితుడిని బుధవారం ఏసీబీ కార్యాలయానికి తీసుకెళ్లనున్నారు.

పేకాట శిబిరంపై దాడి.. ఏడుగురు అరెస్టు

బంజారాహిల్స్, మే 28: ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. షేక్‌పేట వినాయక్‌నగర్‌లో ఉంటున్న అంకూరి నాగరాజు(40) మేస్త్రి. కొంతకాలంగా తన ఇంట్లో ఇతర వ్యక్తులను పిలిపించి పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఫిలింనగర్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో నిర్వాహకుడు నాగరాజుతో పాటు ఇంద్రయ్యగౌడ్, రామావత్ జహంగీర్, బానోత్ కిషన్, ఎల్లాగౌడ్, సురేశ్, రత్లావత్ పాండునాయక్ పేకాడుతూ పట్టుబడ్డారు. వీరివద్ద నుంచి రూ.31,300 నగదు, ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులను గేమింగ్ యాక్ట్ కింద అరెస్ట్ చేశారు.

చిలుకానగర్‌లో తెరిచిన మ్యాన్‌హోల్‌తో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

వెంగళరావునగర్, మే 28: రాత్రి పూట చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ఘరానా దొంగను ఎస్ఆర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. చోరీ సొత్తును సేకరించి, విక్రయిస్తున్న మరో ఇద్దరు, సొత్తును తాకట్టు పెట్టుకుంటున్న మరొకరిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2 లక్షల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జానకీ రాములు వివరాలను వెల్లడించారు. ఏపీలోని తాడిపత్రి సమీపంలో ఉన్న శ్రీరాములపేటకు చెందిన బాలగోవింద్(22) రాత్రి వేళ తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలు చేయడంలో సిద్ధహస్తుడు. నిందితుడు పగటిపూట బస్తీల్లో చెత్త, చిత్తు కాగితాలు ఏరుకునే వాడిలా తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను ఎంచుకొని, రెక్కీ నిర్వహిస్తాడు. పగటిపూట ఎంచుకున్న ఇండ్ల వద్దకు రాత్రి సమయంలో వెళ్లి.. ఆ ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు చేస్తున్నాడు. గతేడాది తాడిపత్రి టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మూడు చోట్ల చోరీలకు పాల్పడి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించాడు. అక్కడి నుంచి రెండు నెలల కిందట హైదరాబాద్‌కు వచ్చి ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దాసారం బస్తీలో ఉంటున్నాడు. ఈ ఏడాది ఎస్ఆర్ నగర్ పీఎస్ పరిధిలో నాలుగు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. చోరీ చేసిన సొత్తును దాసారం బస్తీ గుడిసెల్లోనే ఉంటున్న పి.సుంకప్ప (36), పి.సురేందర్(25)కు అప్పగించాడు. వీరు ఆ సొత్తును విక్రయించి సొమ్ము చేశారు. కొంత చోరీ సొత్తును సనత్‌నగర్‌లో పాన్ బ్రోకర్ వ్యాపారం చేస్తున్న అశోక్‌కుమార్ జైన్ వద్ద తాకట్టు పెట్టారు. ఎస్ఆర్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగిన చోరీ కేసులను దర్యాప్తు చేస్తున్న క్రైం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బాలగోవింద్‌తోపాటు సుంకప్ప, సురేందర్‌ను దాసారం బస్తీలో అరెస్టు చేశారు. చోరీ సొత్తు తాకట్టు పెట్టుకున్న అశోక్‌కుమార్ జైన్‌ను కూడా అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.2 లక్షల విలువ చేసే 30 తులాల వెండి వస్తువులు, 2 తులాల బంగారు ఆభరణాలు రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు.

బదిలీలు, పదోన్నతుల

షెడ్యూల్ విడుదల చేయాలి

టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

కవాడిగూడ, మే 28: పార్లమెంట్ ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ముగిసినందున ఎన్నికల కమిషన్ అనుమతితో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సడలింపు తీసుకొని ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్‌సీ, జాక్టో ప్రతినిధులతో కలిసి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జరిపిన చర్చల్లో ఎన్నికల సంఘం అనుమతి తీసుకొని షెడ్యూల్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ, నేటి వరకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుంచి లేఖను పంపకపోవడం విచారకరమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి మంగళవారం పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్నీ తొలిగిపోయినందున గత అక్టోబర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పున:ప్రారంభించాలని కోరారు. గత అక్టోబర్‌లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్స్ అందరిని రిలీవ్ చేసి, నూతన పాఠశాలలకు పంపించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలి

ఖైరతాబాద్, మే 28 : ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నేపథ్యంలో పోరాటాలు చేసిన వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని జస్టిస్ చంద్రకుమార్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ శాతం ప్రస్తుత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకులే ఉన్నారని, ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమస్య లేదన్నారు. కాని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేద వారు కోర్టులకు తిరగాలంటే ఆర్థికంగా సతమతవుతున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకేఒక మెమోను జారీ చేసి కేసులన్నింటినీ ఎత్తివేయవచ్చని, ఆ దిశగా చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ మాజీ ఎంపీ అజీజ్ పాషా, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఓట్ నీడ్ గ్యారంటీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు సోగరా బేగం, ప్రొఫెసర్ వెంకట రాజయ్య పాల్గొన్నారు.

స్పా ముసుగులో వ్యభిచారం

కార్వాన్, మే 28: స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ మహిళ, పురుషుడితో పాటు మొత్తం 10 మందిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. గుడిమల్కాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బైరి రాజు కథనం ప్రకారం.. నానల్ నగర్‌లోని ఏజీఎం అపార్ట్‌మెంట్‌లో ఓ మహిళ జన్నత్ స్పా, మ్యాజికల్ స్పా పేరుతో రెండు మసాజ్ సెంటర్లను నిర్వహిస్తున్నది. అక్కడికి మసాజ్ కోసం వచ్చే వారికి యువతులను ఎరగా వేసి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమచారం అందింది. ఈ క్రమంలో పోలీసులు రెండు స్పా సెంటర్లపై దాడిచేసి వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకురాలితో పాటు ఆమెకు సహకరిస్తున్న ఓ వ్యక్తిని, వ్యభిచారం చేస్తున్న ఏడుగురు యువతులను, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులు, విటులను రిమాండ్‌కు తరలించారు. ఏడుగురు మహిళలను రెస్క్యూ హోంకు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఏటీఎం ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు

నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు

బంజారాహిల్స్, మే 28: ఏటీఎం కేంద్రంలోకి ప్రవేశించి అకారణంగా ఏటీఎం స్క్రీన్‌ను పగలగొట్టిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. టోలీచౌకిలోని రాహుల్ కోఆపరేటివ్ సొసైటీలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలోకి ఈనెల 26న మధ్యాహ్నం ఇద్దరు యువకులు ప్రవేశించారు. ఏటీఎం మిషిన్ వద్దకు వచ్చిన వారిలో ఒకరు అకారణంగా ఏటీఎం డిస్‌ప్లే స్క్రీన్‌ను పిడికిలితో పగలగొట్టి బయటకు వెళ్లిపోయాడు. మంగళవారం స్క్రీన్ పగిలిన విషయాన్ని గుర్తించిన టోలీచౌక్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎండీ రాహిల్ అమీన్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 427 సెక్షన్‌తో పాటు పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

పట్టించుకోని ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ

విద్యుత్ వైర్లు తగిలి బాలుడికి తీవ్ర గాయాలు..

మల్లారెడ్డి ఆస్పత్రికి తరలింపు

కుత్బుల్లాపూర్, మే 28: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ బాలుడికి కరెంట్ షాక్ తగిలి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ చివరి బస్టాప్ వద్ద నిత్యం రద్దీగా ఉంటుంది. అక్కడే ఆటో స్టాండ్ కూడా ఉన్నది. ఈ ప్రాంత ప్రజలు దాదాపు ఈ ప్రాంతం నుంచే రాకపోకలు కొనసాగిస్తారు. ఈ బస్టాపు సమీపంలోనే కంచెలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఉన్నది. ఇదిలా ఉండగా.. మంగళవారం సాయంత్రం అదే ప్రాంతానికి చెందిన ఎనిమిదేండ్ల అబ్దుల్ రెహమాన్ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. అక్కడ వైర్లు కిందకు వేలాడుతున్నాయి. ఈ వైర్లు బాలుడి ముఖం, ఛాతిపైన తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి బాలుడిని హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. బాలుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సుభాష్‌నగర్ డివిజన్ లాస్ట్ బస్టాప్ వద్ద కంచ లేకుండా ట్రాన్స్‌ఫార్మర్, వైర్లు

అధికారులకు మొరపెట్టుకున్నా..

నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీఓ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

ఏకకాలంలో తనిఖీలు

రూ.1,37,440 నగదు, పలు ఫైల్స్ స్వాధీనం

సిబ్బందిని, ఏజెంట్లను ప్రశ్నించిన అధికారులు

దరఖాస్తుదారులతో మధ్యవర్తుల గురించి ఆరా

మలక్‌పేట, బండ్లగూడ, టోలిచౌకి, మణికొండలో సోదాలు

ఆన్‌లైన్ సేవలు వినియోగించుకోవాలని ఏసీబీ సూచన

ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దన్న ఏసీబీ అధికారులు

సిటీబ్యూరో, మే 28(నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో నాలుగు ఆర్టీఓ కార్యాలయాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. నగరంలోని మలక్‌పేట, బండ్లగూడ, టోలిచౌకి, మణికొండ కార్యాలయాల్లో సోదాలు చేశారు. ఈ క్రమంలో ఆర్టీఏ కార్యాలయాల్లోకి సేవల కోసం వచ్చిన దరఖాస్తుదారులను నిలిపివేశారు. సోదాల్లో భాగంగా మొత్తం లక్షా ముప్పై ఏడు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. కాగా, అనధికారికంగా కార్యాలయాల్లో సంచరిస్తున్న 27 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి లైసెన్స్ పత్రాలు, రెన్యువల్స్, ఫిట్‌నెస్ పత్రాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు కొందరు ఉద్యోగులు యూనిఫాం లేకుండా కార్యాలయాల్లో పనులను సక్కబెడుతున్నట్టు అధికారులు గుర్తించారు. కార్యాలయాల్లో ట్రాన్‌జక్షన్ డీడీలు మాత్రమే ఉండాలి. అందుకు విరుద్ధంగా నగదు ఉండటాన్ని గుర్తించారు. టోలిచౌకి ఆర్టీఏ కార్యాలయంలో ఏడుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. రూ.43,360 నగదు స్వాధీనం చేసుకున్నారు. అక్కడి సిబ్బందిని విచారించారు. ఇక మలక్‌పేటలోని కార్యాలయంలో ఏసీబీ సిటీ రేంజ్ డీఎస్పీ కె. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గదిలోని సజ్జపైన ఒక పర్సులో రూ. 22వేల నగదును గుర్తించి, ఆ నగదును స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. బండ్లగూడలో కూడా రూ.48,370 నగదు, మణికొండ కార్యాలయంలో రూ.23,710 నగదును స్వాధీనం చేసుకున్నారు. దరఖాస్తుదారులు మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని ఏసీబీ అధికారులు సూచించారు. రవాణా శాఖ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

ఆక్రమణల తొలగింపు

బంజారాహిల్స్, మే 28: ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఆక్రమణలను షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది మంగళవారం కూల్చివేశారు. అధికారుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎమ్మెల్యే కాలనీని ఆనుకుని సుమారు 600 గజాల ఖాళీ స్థలం ఉన్నది. దీన్ని ప్రభుత్వ స్థలంగా ల్యాండ్ బ్యాంకులో ఉంచారు. కాగా, ఈ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ఇటీవల కొంతమంది వ్యక్తులు స్థలం చుట్టూ బ్లూషీట్లు ఏర్పాటు చేశారు. సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది మంగళవారం అక్కడికి చేరుకుని జేసీబీ సాయంతో బ్లూ షీట్లను కూల్చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-334110

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-334207

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-328144

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083.
NT-327838

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377.
NT-334106

PLOT FOR SALE

★6,50,000/- రూ.లకే 242 చ.గజా 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లచెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం॥ Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585.
NT-327644

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666.
NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027.
NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255.
NT-320394

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716.
NT-328341

HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155.
NT-327640

WANTED

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804.
NT-311995

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్స్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602.
NT-327629

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883.
NT-339501

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

CHANGE OF NAME

★I, RAMDAS, S/o. Bhadru Naik, Junior Works Manager (Tech)/919217, Ordnance Factory Medak, A Unit of Armoured Vehicles Nigam Limited, Ministry of Defence, Govt. of India Enterprise, Yeddumailaram, Dist. Sangareddy (TS)-502 205, R/o. H.No. 9-13, Devunigundu Thanda, Burgula, Dist. Rangareddy (TG)-509 202. Changed My Name and shall be known as MUDAVATH RAMDAS for all purposes.
NT-8692

★I, KRISHNA BIRESHETTY, R/o. 3-206/1, Plot-43, Nandi Hills, RN Reddy Nagar, Meerpet, Rangareddy-500 097. Changed My Name as KRISHNA KUMAR BIRESHETTY, S/o. Rama Chander Rao Bireshetty.
NT-334124

★I, RAJASHAKER REDDY KONDAKALLA, R/o. H.No. 3-4-174/12/A, Kantha Reddy Nagar, Attapur, Ranga Reddy-500 048. Changed My Name as RAJASHEKER REDDY KONDAKALLA, S/o. Krishna Reddy Kondakalla.
NT-334124

CHANGE OF NAME

★I, BALLA NIRMALA KUMARI, W/o. Balla Durga Nageswara Rao, Plot No. 149, H.No. 3-21/1, SBH Colony, Munganoor, Hayathnagar, Ranga Reddy District-501 505. Changed My Name as DONTAMSETTI NIRMALA KUMARI.
NT-333863

★I, VIJAY KUMAR AGARWAL, S/o. Nand Kishore Agarwal, R/o. H.No. 14-2-398/7, Razak Pura, Gosha Mahal, Hyd-12, Telangana, have Changed the Name of My Minor Daughter JIYA AGARWAL (DOB: 19-04-2017) as MEDHA AGARWAL.
NT-328348

★We, ATHOTA SWETHA & AT